www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

## అనుబంధ సంచిక

ఆదివారం, 18 ఆగస్టు 2024 పేజీలు : 4


## ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహ కలిగి ఉండాలి

- 72 మంది గ్రామీణ యువతీ, యువకులకు డ్రైవింగ్ లైసెన్స్ లు అందజేత
- పోలీస్ శాఖ, ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత యువతీ, యువకులకు నిర్ణీత రుసుముతో కూడిన లైసెన్స్ లు అందించడం అభినందనీయం
- ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్



వివరాలు 2లో

# ప్రాణాలను కాపాడే వైద్యులకు రక్షణ కల్పించాలి

- వైద్య విద్యార్థిని మృతికి కారుకులైన వారిని కఠినంగా శిక్షించాలి
- భద్రాచలంలో నిలిచిపోయిన ఓపి సేవలు




2లో..

కలకత్తాలో వైద్య విద్యార్థినిపై అత్యంత పాశ్వీకంగా అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రాణాలను కాపాడే వైద్యులకు వైద్య విద్యార్థులకు రక్షణ కర్పిలించాలని ఇండియన్ మెడికల్ కౌన్సిల్ ఇచ్చిన పిలుపులో భాగంగా శనివారం భద్రాచలం పట్టణ వ్యాప్తంగా అన్ని వైద్యశాలలలో ఓపి సేవలను నిలిపివేసి భద్రాచలం వైద్యులు తమ నిరసనను వ్యక్తం చేశారు. భద్రాచలం పట్టణానికి చెందిన వైద్య బృందం పట్టణంలో నిరసన ప్రదర్శన నిర్వహించి స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఐఎంఏ భద్రాచలం అధ్యక్షులు డాక్టర్ ఆదిమోహన్రావు మాట్లాడుతూ కలకత్తాలో వైద్య విద్యార్థినిపై చేసిన దాడి అత్యంత దుర్మార్గమైన చర్య అని అంతటి అఘాత్యానికి పాల్పడ్డ దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. వైద్యుల రక్షణకు ప్రత్యేకమైన చట్టాలు తీసుకురావాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రాణాలను కాపాడాలని వైద్య వృత్తిని ఎంచుకునే వైద్యులకు రక్షణ లేకుండా పోతే ఎలా అని ఆయన ప్రశ్నించారు.

• భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్షరం న్యూస్

[redacted]

# రోడ్లు అధ్వానం..

**గత పాలకుల పాలనలో నిర్లక్ష్యానికి గురైన ఎన్టిపిసి సింగరేణి ఆర్ఎఫ్సిఎల్ సంస్థల భూ నిర్వాసిత మరియుప్రభావితప్రాంతమైన బిడివిజన్**




**జ్యోతి నగర్ పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నీ ఎన్టీపీసీ భూ నిర్వాసిత మరియు ప్రభావిత ప్రాంతమైన నర్రశాలపల్లి మల్కాపూర్ జంగాలపల్లి గ్రామాలకు వెళ్లే రోడ్డు అధ్వానంగా తయారైంది. 3 గ్రామాలతో ఎన్టీపీసీ పరిధిలోని అనేక కాలనీలకు వారధిగా నిలుస్తున్న ఈ రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చేందుకు గత పాలకులు ఎవరూ పట్టించుకోలేదు వందల సంఖ్యలో ప్రజలు ఈ రోడ్డు వెంట ప్రతి నిత్యం రాకపోకలు కొనసాగిస్తుంటారు. ఈరోడ్డు చాలా చోట్ల దెబ్బతినగా ఇటీవల కార్పొరేషన్ వారి గుంతలు పూడ్చిన కూడా వర్షాలకు మట్టి కొట్టుక పోవడం వలన ఇంకా ఎక్కువ గుంతలు అయ్యాయి. ఇప్పటి వరకు కనీసం మరమ్మతులు చేపట్టకపోవడం అటు కార్పొరేషన్ కి ఇటు భూ నిర్వాసిత మరియు ప్రభావిత ప్రాంతం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మహారత్నా కంపెనీకి సిగ్గుచేటు. ప్రస్తుతం కురుస్తున్న

మిగతా2 లో..



విద్యార్థుల భవిష్యత్తుకు మార్గ నిర్దేశకులు

# ఉపాధ్యాయులే..

**పిల్లల చదువు పట్ల ఆసక్తిని కలిగించవలసిన బాధ్యత ఉపాధ్యాయులదే జిల్లా కలెక్టర్ : జితేష్ వి పాటిల్**

**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ అక్షరం న్యూస్:** విద్యార్థుల భవిష్యత్తుకు మార్గ నిర్దేశకులు ఉపాధ్యాయులేనని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులలో చాలామంది మొదటి తరం విద్యార్థులు అని, వారి తల్లిదండ్రులకు కూడా వారి పిల్లల చదువు పట్ల ఆసక్తిని కలిగించవలసిన బాధ్యత ఉపాధ్యాయుల మీద ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. కొత్తగూడెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆనంద ఖని లో గల జిల్లా విద్య శిక్షణ కేంద్రంలో వర్క్ షీట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పెంచడానికి వారికి ఇంటి పనిగా వర్క్ షీట్లు అందించే కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా

మిగతా2 లో..

# గురుకుల పాఠశాలల సమస్యలపై వినతి



**జ్యోతి నగర్ పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో.. ఉన్న ప్రభుత్వ గురుకుల పాఠశాలలో అనేక సమస్యలతో విద్యార్థిని విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని, ఆహార విషయంలో.హాస్టల్ లో మెనూ ప్రకారం పిల్లలందరికి కాంట్రాక్టర్ నాణ్యమైన ఆహారం పెట్టడంలో విఫలం అవ్వడం వల్ల విద్యార్థిని విద్యార్థులు ఇబ్బందుల పడుతున్నారనీ దళిత సంఘాల నాయకులు శనివారం జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. ..కూరగాయలకు సంబంధించిన కాంట్రాక్టర్ నాశిరకమైన కూరగాయలను పెడుతుండడం వలన పిల్లలకు వాంతులు అయ్యే పరిస్థితి నెలకొన్నది. హాస్టల్ లో సరైనా బాత్రూం లను సుబ్రపర్చకుండా దుర్వాసన వస్తుందని.అలాగే ఇక్కడి హాస్టల్ లోతగినన్ని రక్షణ చర్యలు ఏ మాత్రం చేపట్టడం లేదని మరియు సప్తగిరి కాలనిలోవున్న ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనారిటీ హాస్టల్ కు వెళ్ళాలంటే.. సరైనా రోడ్డుదారి, మరియు స్ట్రీట్ లైట్ లేక పోవడం.హాస్టల్ చుట్టు పరిశుభ్రత లోపించడం వలన విపరీతమైన దోమలతో..పిల్లలు అనేక జబ్బులు పడుతుండడం వలన పిల్లలు ఎక్కువ రోజులు, ఇంటికే పరిమితం అవుతున్నారని

మిగతా2 లో..

## సోదర భావానికి ప్రతీకగా రక్షాబంధన్

**-బిజెపి మండల అధ్యక్షులు చిలువేరు సంపత్ కుమార్**



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, ఆగస్టు 17 అక్షరం న్యూస్:** మండల కేంద్రంలోని వివిధ పాఠశాలలో శనివారం బిజెపి ఆధ్వర్యంలో రక్షబంధన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం నువ్వు నాకు రక్ష నేను నీకు రక్ష మనం దేశానికి ధర్మానికి రక్ష అని నినాదం చేస్తూ రక్షబంధన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు చిలువేరు సంపత్ కుమార్ మాట్లాడుతూ సోదరభావానికి ప్రతీకగా భారతదేశం అంతా జరుపుకునే రాఖీ పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సాయి,హరీష్,లింగమూర్తి,స్కూల్ ఉపాధ్యాయులు ఉమామహేశ్వర్, శ్రీకాంత్, ప్రసాద్, చంద్రమౌళి, తదితర ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వేములవాడ సుభాష్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులుగా కనికరపు రాకేష్



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఆగస్టు - 17 (అక్షరం న్యూస్):** వేములవాడ నగరానికి చెందిన కనికరపు రాకేష్ ను సుభాష్ స్పోర్ట్స్ క్లబ్ గౌరవ అధ్యక్షులు గా. నియమించినట్లు చిలుక రమేష్ తెలిపారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతు యువకులు మంచి శిక్షగా నైపుణ్యంతో అన్ని రంగాలలో ముందుకు తీసుక పోతామని అన్నారు.. పేద విద్యార్థులకు చదువు కోవడానికీ సహకారం అందించ గలమని ఆటలలో నైపుణ్యం ఉన్న వారికి జిల్లా స్థాయిలో శిక్షణ ఇప్పించగలమని అన్నారు. కాగా అనుక్షణం ప్రజా సమస్యలపై తనదైన శైలిలో స్పందిస్తూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు పోతున్న కనికరపు రాకేష్ సుభాష్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులుగా నియామకం కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.. రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుతున్నారు.

## వీర్లపల్లి ఈశ్వర కృప వృద్ధాశ్రమమును తనిఖీ చేసిన జిల్లా సంక్షేమాధికారి రవూష్ ఖాన్



**జ్యోతి నగర్ ఆగస్టు 17 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** వీర్లపల్లి గ్రామంలోని ఈశ్వర కృప వృద్ధాశ్రమమును" జిల్లా సంక్షేమాధికారి రవూష్ ఖాన్ శనివారం సందర్శించి తనిఖీ చేశారు. ఆశ్రమ' గదులను, వంటగదిని మరియు బాతరూములను కూడా పరిశీలించి ఆశ్రమ శుభ్రత పట్ల సంతృప్తిని వెలిబుచ్చినారు.ఈ సంధర్భంగా ఆశ్రమ వాసులతో మాట్లాడుతూ సంక్షేమాధికారి వృద్ధులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, పరిశుభ్రత పట్ల శ్రద్ధ కలిగి ఉండాలని సూచించారు. ఆశ్ర మాన్ని సందర్శిస్తున్న డాక్టర్ గురించి ఆయన వాకబు చేసినారు. ఆశ్రమ నిర్వాహణ పట్ల సంతృప్తిని, సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ అధ్యక్షులు పి.టి.స్వామి డైరెక్టర్ గంట సత్తయ్య ఎల్ మాధవరెడ్డి, పి.గీతా రాణి బట్టల వెంకటయ్య, జోకీ సత్యనారాయణ మరియు సలహాదారు శ్రీ సీతారారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్‌పై హత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి



**మహబూబాబాద్ /గార్ల /ఆగస్టు 17/అక్షరం న్యూస్:** ఆగస్టు 9న పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో కోల్ కత్తాలో వైద్య విద్యార్థిని డ్యూటీలో ఉన్న సమయంలో కొంతమంది ఆగంతకులు సామూహిక హత్యాచారానికి పాల్పడి హత్య చేసిన నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని పి డి ఎస్ యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్ డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పి డి ఎస్ యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్ మాట్లాడుతూ,రోజురోజుకి మహిళలపై కామాంధుల అరాచకాలు పెరిగిపోతున్నాయని, 78 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దిశా, నిర్భయ, ఫోక్సో ఇలా ఎన్ని చట్టాలు వచ్చినప్పటికీ ఎటువంటి రక్షణ లేదని చట్టాలన్నీ డబ్బున్న వారి చేతుల్లో చుట్టాలుగా మారుతున్నాయని అన్నారు. తల్లి జన్మనిస్తే డాక్టర్లు పున:ర్జన్మణిస్తున్నారని అటువంటి డాక్టర్స్ పై లైంగిక వేధింపులు జరపడం చాలా బాధాకరమన్నారు. ఆగస్టు 9వ తేదీన వైద్య విద్యార్థిపై అత్యాచారం జరిగిన ఇంతవరకు ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు.ఈ మధ్యకాలంలోనే చాలా రాష్ట్రాలలో మరి మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా హత్యాచారాలకు పాల్పడుతూన్న కొందరు పెద్ద పెద్ద నాయకుల అండదండలతో బయటకు వస్తున్నారు కానీ వాళ్ల చేతులలో బలైపోతున్న విద్యార్థులకు, మహిళలకు మాత్రం న్యాయం జరగకుండా పోతుందని అన్నారు. విద్యార్థులపై, మహిళలపై అత్యాచారానికి పాల్పడిన దుండగులు ఎంత పెద్ద అండదండలు ఉన్న, వారి పైన చర్యలు తీసుకోవాలన్నారు. హత్యాచారం చేసిన నిందితులకు వేరే వారు ఎవరు అమ్మాయిలపైన మహిళలపైన అత్యాచారం చేస్తే ఈ విధంగా శిక్షలు ఉంటాయా అని తెలిసే విధంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసును సిబిఐ కి అప్పగించిందని వారు సమగ్ర దర్యాప్తు చేసి వైద్య విద్యార్థి పై లైంగిక వేధింపులకు పాల్పడి అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడవలసిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పై ఉందని అన్నారు. వైద్య విద్యార్థిని కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నాయకులు సిద్ధు, ప్రకాష్, దినేష్, మహేందర్, భరత్, భూషణ్, జైపాల్, తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి విద్యానికేతన్‌లో రక్షాబంధన్ వేడుకలు



**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 17 అక్షరం న్యూస్:** అన్నా చెల్లెళ్ళు అనుబంధానికి భరోసాకు రక్షాబంధన్ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకీ శ్రీనివాస్ పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో శనివారం ంందస్తు రక్షా బంధన్ వేడుకలుౕంంచారు ఈ వేడుకలో పాఠశాల ్యార్థినిలు అన్నా చెల్లెళ్ళ అనుబంధానికి ప్రతీకగా విద్యార్థులకు రాఖీలు కట్టి తమ ఆప్యాయతను చాటారు ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల కరస్పాండెంట్ అల్లెంకి రజనీ శ్రీనివాస్ మాట్లాడుతూ రాఖీ రక్షా బంధన్ లేదా రాఖీ పౌర్ణమి అని పిలిచే ఈ పండుగను కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి లేదా జంద్యాల పూర్ణిమ అని కూడా పిలుస్తారని తెలిపారు అన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారని అన్నకుగాని తమ్మునికిగాని ప్రేమ సూచకంగా సోదరి రాఖీని కట్టడం ఈ పండుగ ప్రధాన విశేషం అని అన్నారు రాఖీ అనగా రక్షణ బంధం ఇది అన్నా చెల్లెల్లు అక్కా తమ్ముళ్ళు జరుపుకునే మహోత్తరమైన పండుగ అని చెల్లి తన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేదే ఈ రాఖీ అని పండగ ఆవిశిష్టతను పిల్లలకి వివరించారు నీవు నాకు రక్ష నేను నీకు రక్ష మనమిద్దరం దేశానికి రక్ష అని పిల్లలతో ప్రతిజ్ఞ చేయించారు అనంతరం పాఠశాల ఉపాధ్యాయినీలు ఉపాధ్యాయులకు రాఖీలు కట్టి తమ అనురాగాన్ని చాటారు ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ ప్రిన్సిపాల్ విజయ్ రజియుద్దీన్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఓరియంటేషన్ డే



**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 17 అక్షరం న్యూస్ :** పెద్దపల్లి ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల సెమినార్ హాల్లో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జేఎన్టీయూ కొండగట్టు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగ అధిపతి ప్రొఫెసర్ డాక్టర్ సతీష్ మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ వ్యవస్థాపకులు మరియు మోటివేషనల్ స్పీకర్ శ్రీనివాస్ హాజరై విద్యార్థులకు వారి భవిష్యత్తు గురించి వివరించడం జరిగింది ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు ఇంజనీరింగ్ వైపు అడిగేయడం శుభసూచికమని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలను ఎంచుకోవడం ఒక తెలివైన నిర్ణయమని కళాశాల ద్వారా విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించడం కొరకు ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ గత 40 సంవత్సరాలుగా మారుమూల ప్రాంతంలో చదువుతున్న విద్యార్థులకు సేవలందిస్తూ ఎందరో మంది విద్యార్థుల జీవితాలను స్థిర పడే విధంగా చేస్తుందని ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం జాయిన్ అయిన విద్యార్థులు మొదటి రోజు నుండే ఒక లక్ష్యం ఏర్పరచుకొని ఎప్పటికప్పుడు నూతన సాంకేతికతను నేర్చుకుంటూ క్రమశిక్షణతో చదివి ఉద్యోగ అవకాశాలు పొందే విధంగా ముందుకు వెళ్లాలని ఇప్పుడున్న తరుణంలో ఉద్యోగ అవకాశాలు పొందడం అనేది బ్రాంచీలతో సంబంధం లేకుండా పొందవచ్చని తల్లిదండ్రులు విద్యార్థుల యొక్క చదువు పట్ల ఎప్పటికప్పుడు గమనిస్తూ విద్యార్థులను సక్రమమైన మార్గంలో ఉంచేట్టు తల్లిదండ్రులు కృషి చేయాలని తమ యొక్క కళాశాల లో 15 సంవత్సరాల పైగా అనుభవం కలిగిన అధ్యాపకులచే విద్యార్థులకు బోధన అందిస్తూ విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు పొందే విధంగా కార్యక్రమాల రూపొందిస్తూ ప్రాక్టికల్ నాలెడ్జ్ అందించే విధంగా సెమినార్స్ ఇండస్ట్రియల్ విజిట్స్ క్యాంపస్ ప్లేస్మెంట్స్ ఇలాంటివి విద్యార్థులు అందిస్తామని అన్నారు తమ యొక్క కళాశాల పై నమ్మకం ఉంచి ఈ యొక్క కళాశాలలో సీట్ పొందున విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు కళాశాల డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేషన్ మాట్లాడుతూ తమ యొక్క కళాశాల ఫౌండర్ చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి మరియు చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి నేతృత్వంలో వారి మార్గదర్శకంలో ప్రతిష్టాత్మకమైన ఎన్ఎసిసి అక్రిడేషన్ పొందడం జరిగిందని మరియు రానున్న కాలంలో అటానమస్ దిశగా ముందుకు వెళ్తున్నామని అంతేకాకుండా జిల్లాలో 100% అడ్మిషన్స్ పొందిన ఏకైక కళాశాల రానున్న కారణంగా విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించే విధంగా కార్యక్రమాల రూపొందించి విద్యార్థులకు అందించడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ సతీష్ శ్రీనివాస్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేషన్ ఏవో సురేష్ మేనేజ్మెంట్ రిప్రజెంటేటివ్ రాజిరెడ్డి విభాగాధిపతులు డాక్టర్ నటరాజన్ స్వాతి పద్మిని మరియు సీనియర్ ఆధ్యాపకులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

# క్యాన్సర్ పేషెంట్ గుండు కనకయ్యకు రూ.లక్ష ఆర్థిక సహాయం అందించిన చిన్ననాటి స్నేహితులు



**జ్యోతి నగర్ ఆగస్టు 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** చిన్నప్పటి స్నేహం ఇంకా గుర్తుంచుకొని ఆపదలో ఉన్న తమ స్నేహితుడికి చిన్ననాటి స్నేహితులు లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేసిన సంఘటన రామగుండంలో జరిగింది. క్యాన్సర్ పేషెంట్ గుండు కనకయ్యకు ఆర్థిక సహాయం అందించిన దోస్తులు. ఒక రూపాయి రెండు రూపాయలు కాదు ఏకంగా ఒక లక్ష మూడు వేల ఒక వంద రూపాయలు. 1986-87 విద్యా సంవత్సరంలో రామగుండంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి విద్యను అభ్యసించిన మిత్రులు నేటి ఆధునిక టెక్నాలజీని వినియోగించుకుంటూ వాట్సప్ వేదికగా బాల్యమిత్రులు అనే గ్రూప్ మెయింటైన్ చేస్తూ అనారోగ్య స్థితిలో ఉన్న తన మిత్రుడు గుండు కనకయ్య పరిస్థితిని చూసి చలించి అందరూ కలిసి లక్షకు పైగా రూపాయలను జమచేసి నేరుగా అతని గృహంలో శనివారం కలిసి ధైర్యాన్ని అందించి, ఆ డబ్బులను అందజేశారు... మిత్రుడు కనకయ్య పరిస్థితిని చూసి మిత్రులందరు కూడా స్పందించి తగిన సహాయం చేసి చేదోడు వాదోడుగా నిలుస్తామని ధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. అనారోగ్యంతో బాధపడుతున్న మిత్రుడు అధైర్య పడవద్దు అని, నాటి నేటి మిత్రులు అందరూ.. తోడుగా నిలుస్తామని భరోసా ఇవ్వడం బాల్యమిత్రుల బంధాన్ని మరింత దృఢపరుస్తున్నది. సమాజంలో బాధ్యతగా వ్యవహరిస్తూ మిత్రులను ఆపద వేళ ఆదుకునే మిత్రులు తోడు ఉండడం ఎంతో గొప్ప వరం. నాడు నేడు మిత్రులమే.. కష్టనష్టాలు పంచుకునే దోస్తులమే అని భుజం తట్టి చెప్పడం కళ్ళు చెమ్మగిల్లేలా చేశాయి... ఈ కార్యక్రమంలో భాగ్యనగరం రాజబాబు,కందుల పోచం,రమేష్,సలీం, ఎం శ్రీనివాస్, కే.సత్యనారాయణ, అబ్దుల్ తఖీ,హఫీజ్,నరసింగరావు, జోసెఫ్, మల్లేష్,మోయినోద్దీన్,భూమేష్,రవీందర్,సత్యనారాయణ,గట్టయ్య,శ్రీనివాస్,సారయ్య,మొహమ్మద్,ఉప్పల్ రావ్,వెంకటేష్,శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.


# బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులకు నిరసనగా..






### - రామగుండం కార్పొరేషన్ ప్రాంతంలో హిందు సంఘాల ఐక్య వేదిక బంద్






**జ్యోతి నగర్ ఆగస్టు 17 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** బంగ్లాదేశ్ దేశంలో మైనార్టీలుగా ఉన్న హిందువులపై దాడులను నిరసిస్తూ శనివారం రామగుండం కార్పొరేషన్ ప్రాంతంలో హిందు సంఘాల ఐక్య వేదిక బంద్ నిర్వహించింది. ఐక్య వేదిక నాయకులు, కార్యకర్తలు రామగుండం, ఎన్‌టీపీసీ, j.ట్నటింక్లయిన్ కాలనీ, గోదావరిఖనిలోని వ్యాపారకూడళ్లలో ర్యాలీ నిర్వహించారు. చాలా మంది వ్యాపారులు, కుల సంఘాల నాయకులు స్వచ్ఛందంగా బంద్‌లో, ర్యాలీలో పాల్గొన్నారు. గోదావరిఖని కళ్యాణ్ నగర్ రాజస్థాన్ భవన్ నుంచి లక్ష్మీ నగర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధానచౌరస్తాలో నిర్వహించిన బహిరంగ సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లోని హిందువులపై దాడిని ముక్తకంఠంతో ఖండిరచారు. గతంలో బంగ్లాదేశ్‌లో బంగ్లా భాషను మార్చి ఉర్దు అధికార బాష చేయాలని చూస్తే, ఉర్దు భాషను వ్యతిరేకిస్తూ ఎంతో మంది తిరుగుబాటుదారులను సైన్యం అణిచివేస్తూ, చంపుతుంటే భారత ప్రభుత్వం ఆపరేషన్ ముస్కాన్ పేర ఆపరేషన్ నిర్వహించి బంగ్లాదేశ్‌కు స్వాతంత్ర్య దేశంగా మార్చేందుకు సహకరించిందన్నారు. తిరిగి మళ్లీ కొంత మంది కుట్ర దారులు ఉద్దేశ్యపూర్వకంగా మళ్లీ బంగ్లాదేశ్‌లో అల్లర్లు సృష్టించి మళ్లీ మత రాజ్యంగా మార్చాలని చూస్తున్నారని, అందుకే అక్కడి హిందువులను చంపుతున్నారన్నారు. వెంటనే భారత ప్రభుత్వం జోక్యం చేసుకుని అక్కడి హిందువులను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్, హిందువాహిణి, పలుకుల సంఘాలు, పార్టీల నాయకులు కోట రవీందర్, మహంకాళి స్వామి, సోమవారపు లావణ్య అరుణ్ కుమార్, కందుల సంధ్యారాణి, మేరుగు హన్మంతు, అయోధ్య రవీందర్, అడిగొప్పుల రాజు, తిరుపతి, సంపత్, బెండె. నాగభూషణం గౌడ్,రాజు, ఐలయ్య, బండారి రాయమల్లు, శ్రీధర్, కిశోర్, రాజేష్ శర్మ, ప్రశాంత్, మానస్, సునీల్, లాలా శర్మ, మేరుగు గట్టయ్య,కనకరాజు, టింకు, వీరేశం, గోకుల్ యూత్ అధ్యక్షులు గౌళికార్ రాము, లక్ష్మీయూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు

**చొప్పదండి /కరీంనగర్, ఆగస్టు 17 (అక్షరం న్యూస్ ):**



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ చొప్పదండి పట్టణ శాఖ అధ్వర్యంలో ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలల, కళాశాలల్లో రక్షా బంధన్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కర్మినగర్ జిల్లా ఎస్సేఎఫ్టీ కన్వీనర్ మునిగంటి రాజు, నగర కార్యదర్శి భీమనాథిని వరుణ్, కార్యకర్తలు వెంకటేష్,అజయ్, మహేష్ ప్రభాకర్ అభినయ్,తదితరులు పాల్గొన్నారు.

## కొత్త ఆర్జీ వన్ జీఎంకు కల్చరల్ టీమ్ సత్కారం



**జ్యోతి నగర్ ఆగస్టు 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:**

నూతనముగా అర్జీ వన్ జియం గా పదవి భాధ్యతలు చేపట్టిన డి.లలిత్ కుమార్ ని అర్జీ వన్ కల్చరల్ క్యాప్టెన్ పొన్నాల శంకర్ ఆధ్వర్యంలో శనివారం సత్కరించారు ఈ కార్యక్రమం లో అర్జీ వన్ పర్సనల్ ఆఫీసర్ సారంగపాని స్పోర్ట్స్ సూపర్ వైజర్ రమేష్ తో పాటు సీనియర్ కళాకారులు చీకటి అంజన్న దార సుశీల నోవా శ్యామ్ జనగామ శ్రీనివాస్ కాంపెల్లి నర్సింగారావు సుంకు వెంకటేష్ పొన్నాల కార్తిక్ కీర్తి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పైప్లైన్ మరమ్మత్తు కారణంగా.. ఎన్టిపిసి కృష్ణ నగర్ ఏరియాలో నల్ల నీటికి అంతరాయం

**జ్యోతి నగర్ ఆగస్టు 17 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** పైప్ లైన్ మరమ్మత్తు పనులు కొనసాగుతున్న కారణంగా ఎన్ టి పి సి హెలిపాడ్ ఉపరితల జలాశయం పరిధిలోని కృష్ణా నగర్, శాలపల్లి, మల్కాపూర్, న్యూ పోరట్ పల్లి, జ%శీ%ఘాల పల్లి తదితర ప్రాంతాల్లో మరో రెండు రోజుల పాటు నల్లాల ద్వారా నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ సి హెచ్ శ్రీ కాంత్ తెలిపారు. ప్రజలు సహకరించి నీటిని పొదుపుగా వాడుకోవాలని కోరారు.

## మండల వ్యవసాయ అధికారిగా శ్రీకాంత్



**రామగిరి పెద్దపెల్లి జిల్లా ఆగస్టు 17 అక్షరం న్యూస్ :** రామగిరి మండల వ్యవసాయ అధికారిగా చిందం శ్రీకాంత్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన భూక్య మోహన్ ను ఉన్నతాధికారులు మంథనికి బదిలీ చేయక ఆయన స్థానంలో ముత్తారం మండల వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహిస్తున్న చిందం శ్రీకాంత్ ను ఇక్కడికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయగా బాధ్యతలు స్వీకరించారు.

## 28 నుంచి ఉమ్మడి రామగుండం ఎస్ జి ఎఫ్ క్రీడలు

**జ్యోతి నగర్ ఆగస్టు 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఉమ్మడి రామగుండం జోనల్ స్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ క్రీడలు ఈనెల 28, 29,30 తేదీలలో నిర్వహిస్తున్నామని రామగుండం విద్యాధికారి తెలిపారు. రామగుండం,అంతర్గాం, పాలకుర్తి మండలాల స్థాయి ఎస్ఎఫ్ క్రీడలు ఈనెల 28 29 30 తేదీలలో నిర్వహించనున్నట్లు జోన్ కన్వీనర్ మండల కన్వీనర్లు తెలియజేశారు. ఈనెల 24వ తేదీలోగా మండల స్థాయి క్రీడలు నిర్వహించుకోవాలని తదనంతరం జోన్ క్రీడలు 28వ తేదీన అండర్ 14 అండర్ 17 బాలికలకు కబడ్డీ ఖోఖో వాలీబాల్ క్రీడాంశాలు. 29వ తేదీన అండర్ 14 అండర్ 17 బాలురకు కబడ్డీ ఖో ఖో. వాలీబాల్ క్రీడాంశములు. 30వ తేదీన అన్ని గ్రూపుల వారికి అథ్లెటిక్స్ నిర్వహించబడునని తెలియజేశారు. ఇట్టి క్రీడలలో ప్రతి క్రీడాకారుడు తప్పనిసరిగా ఎలిజిబిలిటీ ఫార్మ్ తో హాజరుకావాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు కే లక్ష్మణ్ టీ శోభారాణి ఎం సోమశేఖర్ ఎండి జావిద్ ప్రకాష్ ఖాజాబీ రాజేశ్వరి శ్రీనివాస్ మాధవి తదితరులు పాల్గొన్నారు.